

## సౌర విద్యుత్ ఉత్పత్తి మరింత పెంచుకుందాం : పట్నం మహేందర్‌రెడ్డి

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ :** పరిశ్రములు, గృహ ఉపయోగ విని యోగం కోసం అవసరమైన విద్యుత్‌ను సౌర శక్తి సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం ప్రభుత్వం అవసరమై సహాయ సహకారాలు అందిస్తాయని ఇది మరింత పెంచాల్సిన అవసరం ఉందని శాసన మండలి లో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. ఎంపి కుసుమ్ పథకం కింద మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలోని మూసాపేట మండలం పరిధిలోని పొన్నకల్ 4,8 మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తికి కేంద్రాన్ని ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ పట్నం సునీతా మహేందర్‌రెడ్డి రైతులతో కలిసి మాట్లాడుతూ ప్రతి ఇంటిలో సౌర విద్యుత్తు ఉత్పత్తి యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని ఆయన పిలుపుని చ్చారు. అందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అవసరమైన సహకారం ఉంటుందని చెప్పారు. ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ యువత నిరుద్యోగులు సౌర విద్యుత్ ఉత్పత్తి కోసం ప్రయత్నిస్తే తద్వారా వచ్చే ఈ విద్యుత్తును తమ ఇళ్లకు, వ్యవసాయానికే కాకుండా ప్రభుత్వం కూడా కొంటుంది. తద్వారా వారు ఉపాధి పొందవచ్చు అని వివరించారు. తమ నియోజకవర్గంలో ఇలాంటి యూనిట్ల అభివృద్ధికి తన వంతుగా చేస్తానని ఆయన వివరించారు. స్థానిక సర్పంచ్, మాజీ ఎంపిటిసి, డైరెక్టర్‌లు హిమదీప్ రెడ్డి, రినీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనతో ఉన్నారు.



## హక్కుల సాధనకు ఉద్యమించాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.బాల నరసింహ

**ప్రజాపక్షం/నాగర్ కర్నూల్ :** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే స్ఫూర్తితో కార్మికులు తమ హక్కుల సాధన కోసం వ్యవస్థపై ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.బాల నరసింహ పిలుపునిచ్చారు. శుక్రవారం బిజినేపల్లి మండల కేంద్రంలో మండల కార్యదర్శి కృష్ణాజీ అధ్యక్షతన నిర్వహించిన 141వ మేడే ఉత్సవాలను నిర్వహించారు. ఎన్నో ఉద్యమాలు త్యాగాల ద్వారా సాధించుకున్న కార్మిక హక్కులను నేడు ప్రపంచీకరణ చేతుల్లో కీలుబొమ్మగా మారిన ప్రభుత్వాలు కార్మికులు హక్కులను కాలరాస్తున్నాయని, వాటి రక్షణ కోసం జరిగే పోరాటంలో కార్మికులంతా ఎర్రజెండా నీడలో ప్రభుత్వాలపై తెగించి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. సరిగ్గా 140 సంవత్సరాల క్రితం సాధించిన ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేసే పన్నెండు గంటల పని విధానాన్ని తీసుకొచ్చే కుట్ర కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని, దానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమించాలని ఫయాజ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఈర్ల చంద్రమౌళి, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, సిపిఐ బిజినేపల్లి మండల సహాయ కార్యదర్శి మధు గౌడ్, ఏఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్నపాగ శ్రీను, రవి, చిన్నపాగ శ్రీను, సాయిలు, మామ్మ పెల్లి నారాయణ, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.



## నిర్మాణంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

విద్య కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి

**ప్రజాపక్షం/వంగూర్ :** తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని రాష్ట్ర విద్య కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని టి.పి.ఎస్. పోల్కంపల్లి టి.పి. ఎస్ స్కూల్లో నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ స్థాయి పరిమాణాలతో పేద విద్యార్థులకు విద్యను అందించాలనే సదుద్దేశంతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ లను ఏర్పాటు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి నిరీక్షణ ఉండకూడదని ప్రతి దశలో సాంకేతిక ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సమంత శాఖ అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

**ప్రజాపక్షం/వీపనగండ్ల :** వీపనగండ్ల మండలం కల్వరాల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం ప్రారంభమైంది. ఈ సందర్భగా లబ్ధిదారులు పోచమోని జ్యోతి ఇంటి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడతూ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే లక్ష్యమని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇళ్లులేని పేదలకు శాశ్వత నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ 10వ వార్డు సభ్యురాలు దేవేంద్రమ్మ, ఆంజనేయులు, గ్రామానికి చెందిన పలువురు నాయకులు, ప్రజల పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితో కార్మిక కర్షక ఉద్యమాలు

**ప్రజాపక్షం/దామరగిద్ద :** మేడే సందర్భంగా దామరగిద్ద మండల కేంద్రంలో సిఐటియు జెండా ఎగరవేశారు. వివిధ గ్రామాల్లో సిపిఎం ఆధ్వర్యంలో కేతనపల్లి దేశయ్ పల్లి కంసాన్ పల్లి పిడెంపల్లి నర్సాపూర్ ఉడమల గిద్ద, మల్రెడ్డిపల్లి, లక్ష్మీ పూర్, ఆశన్‌పల్లి తదితర గ్రామాల్లో ఎర్రజెండాలు ఎగురవేసి మేడే స్ఫూర్తిని కొనసాగించాలని ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని కార్పొరేట్ విధానాలు నశించాలని నినదించారు. రైతు కార్మిక వ్యతిరేక విధానాలు వ్యతిరేకంగా మేడే స్ఫూర్తి తో పోరాడాలని అన్నారు. కార్యక్రమంలో దేశాయ్ పల్లి లాలప్ప సర్పంచు, రామకృష్ణ, శివకుమార్, విజయ్ బాబు, ప్రకాష్, హన్మంతు, నర్సింహా, బాల్ రాజ్, శ్రీనివాస్, ఖాజా వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల సాధన కోసం ఉద్యమాలకు సిద్ధం

ఎఐటియుసి మెడికల్ ఎంప్లాయిస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి




**ప్రజాపక్షం/జడ్చర్ల :** చికాగో అమరవీరుల నెత్తుటి సాక్షిగా మెరిసిన మేడే జెండా ఉద్యమ స్ఫూర్తితో కార్మిక హక్కుల సాధనకు ఉద్యమాలకు సిద్ధం కావాలని తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. 141వ అంతర్జాతీయ శ్రామిక దినోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం ఎఐటియుసి నేతృత్వంలో జడ్చర్ల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో ఏఐటియుసి జెండాను మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షురాలు శాంతకుమారి ఆవిష్కరించారు. అనంతరం ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు భాగీకృష్ణ అధ్యక్షతన మేడే సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లు తీసుకొచ్చి కార్మికుల ఉనికికి సంక్షేమం మనుగడకు సమాధులు తీస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య రంగంలో ఉద్యోగులు కాంట్రాక్టు కార్మికులు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్, ఆసుపత్రి నర్సింగ్ సూపరిటెంట్ భాగ్య లక్ష్మి, ఏఐటీయూసీ మెడికల్ యూనియన్ జిల్లా నేతలు భాస్కర్, అరుణ్, శాంతకుమారి, బ్రాంచ్ నాయకులు నరసింహ, మల్లేష్, నవీన్, కృష్ణ, రాజేష్, శేఖర్, భాస్కర్ రెడ్డి, పద్మమ్మ, అలివేల, శివలీల, నరసమ్మ, భార్గవి, నీరజ, అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సంతోష్




**ప్రజాపక్షం/నారాయణపేట్ :** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే స్ఫూర్తితో కార్మికులకు తమ హక్కుల సాధన కోసం వ్యవస్థపై ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సంతోష్ పిలుపునిచ్చారు. నేడు మరికల్ ధన్వాడ పట్టణ కేంద్రంలో నిర్వహించిన 141వ మేడే ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఎన్నో ఉద్యమాలు త్యాగాల ద్వారా సాధించుకున్న కార్మిక హక్కులను నేడు ప్రపంచీకరణ చేతుల్లో కీలుబొమ్మగా మారిన ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని వాటి రక్షణ కోసం జరిగే పోరాటంలో కార్మికులంతా ఎర్ర జెండా నీడలో ప్రభుత్వాల పై తెగిచి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. సరిగ్గా 140 సంవత్సరాల క్రితం సాధించిన ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేసి పన్నెండు గంటల పని విధానాన్ని తీసుకొచ్చే కుట్ర కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని దానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమించాలని ఎఐటీయూసీ ఉపాధ్యక్షుడు వెంకటేష్ భారీగా ర్యాలీ నిర్వహిస్తూ ఇంద్ర గాంధీ చౌరస్తాలో తదితర నాయకులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను కార్మికులు ఏకంగా ఉద్యమించాలని రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వారనికి గుణపాతం చెప్పాలని విధానాన్న కండగడుతూ కార్మికులకు నిత్యవసర వస్తువులను అదేవిధంగా ఎఐటీయూసీ జెండా ఆవిష్కరణ ఎగరేయడం జరిగిందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి భవన నిర్మాణ కార్మిక సంఘం షూరిటీ గోపి అధ్యక్షులు కార్యదర్శి కురుమున్న వెంకన్న, రాజు, నాగేశ్వర రావు , కే.రవి, కృష్ణయ్య, ఎలక్ట్రికల్ యూనియన్ కృష్ణయ్య, రాజేశ్వర్ రెడ్డి, పి.ఆంజనేయులు, ప్రవీణ్ కుమార్ , కృష్ణయ్య హమాలి, యూనియన్ అధ్యక్షులు గనేటి శ్రీనివాసులు , కార్యదర్శి జి. వెంకటేష్, బొల్లారం రాములు, నాగరాజు, ఎల్లప్ప, బైక్ అసోసియేషన్ యూనియన్ అధ్యక్షులు చెన్నారెడ్డి, రవి, షఫీ కాజా, శ్రీరాములు పాల్గొన్నారు.

# కార్మికుల కృషితోనే అభివృద్ధి సాధ్యం

మేడే వేడుకల్లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**ప్రజాపక్షం/గద్వాల రూరల్ :** సంఘటిత, అసంఘటిత కార్మికుల కృషితోనే ఏ రంగంలోనైనా అభివృద్ధి సాధ్యమవుతుందని, వారి సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మేడే ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం గద్వాల ఐడిఓసి సమావేశపు మందిరంలో కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి కార్మికులు ఎంతో బాధ్యతతో పని చేస్తుంటారని, వారి హక్కులను కాపాడేందుకు, సేవలకు గుర్తుగా ప్రతి ఏటా మే 1న ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు. కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఇచ్చే లేబర్ కార్డులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, రెన్యువల్ చేసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వం నుంచి అందే పథకాలకు అర్హత కోల్పోవాల్సి వస్తుందన్నారు. పని ప్రదేశంలో మహిళలపై వివక్ష, లైంగిక వేధింపుల నివారణకు ఉద్దేశించిన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కార్మికులకు అవసరమైన న్యాయ సహాయం ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ఐటిఐ, ఎటిఐ విద్యార్థులకు సాంకేతికాభివృద్ధి పై శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అలంపూర్ నియోజకవర్గంలో కూడా త్వరలో ఏటీసీ కేంద్రం ఏర్పాటు కానున్నట్లు చెప్పారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో తరచు జాబ్ మేళాలు నిర్వహిస్తుండటంతో నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. యువత తమకు ఉద్యోగాలు ఎక్కడ వచ్చిన చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. పలు అంతర్జాతీయ వెబ్‌సైట్లలో ఉద్యోగాలకై రిజిస్ట్రేషన్ చేసుకుంటే ఆయా విదేశీ భాషలు నేర్చుకొని, మంచి వేతనాలతో అక్కడ ఉద్యోగాలు పొందవచ్చున్నారు. ప్రభుత్వం నుంచి తీసుకునే వివిధ రుణాలను సొంత అవసరాలకు ఖర్చు పెడితే లాభం లేదని ఏవైనా వృత్తులు, వ్యాపారాలు చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం కార్మిక శాక ఆధ్వర్యంలో ముద్రించిన బుక్లెట్లను కలెక్టర్ పలువురు జిల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం వివిధ శాఖల్లో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు, పరిశ్రమ యాజమాన్యాలకు అవార్డులు అందజేశారు. పలువురు కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జిల్లా లీగర్ సర్వీసెస్ అథారిటీ ప్రతినిధి రాజేందర్, సహాయ కార్మిక అధికారి వేణుగోపాల్, జిల్లా ఉపాధి కల్పనాధికారి చరణ్ దీప్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నుషిత, బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా, డిఈవో విజయలక్ష్మి, ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ, మండల ప్రత్యేక అధికారి నూకరాజు, ఇతర అధికారులు, కార్మికులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఎర్రజెండా పోరాటంతోనే ప్రపంచంలో కార్మికుల కష్టాలకు ముగింపు

సిపిఐ జిల్లా నాయకులు శ్రీరామ్

**ప్రజాపక్షం/పానుగల్ :** ప్రపంచంలో ఎర్రజెండా పోరాటంతోనే కార్మికుల కష్టాలకు ముగింపు లభిస్తుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరామ్ అన్నారు. పానుగల్ మండలం వెంగళయపల్లిలో సిపిఐ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను నిర్వహించారు. సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి మల్లెపు బాలస్వామి అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీరామ్ మాట్లాడుతూ అమెరికా దేశం చికాగో నగరంలో కార్మికులు రోజు 18 గంటల పని దినానికి వ్యతిరేకంగా పని గంటల తగ్గించాలని ఉద్యమించాలన్నారు. కోడుల వల్ల 8 గంటల పని దినాన్ని 10 గంటలకు పెరిగిందని, సమ్మె హక్కు, సంగం పెట్టుకునే హక్కు లేకుండా చేసిందని విమర్శించారు. కార్మికులు కష్టజీవులకు ఎర్రజెండా మాత్రమే న్యాయం చేస్తుందని ఐక్యమై పోరాడాలన్నారు. రాముడు, బాలమశమ్మ, నరసమ్మ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## నిత్యం శ్రమించే పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

**ప్రజాపక్షం/కొత్తకోట :** కొత్తకోట మండలము లోని నాటవెల్లి గ్రామంలో కార్మిక దినోత్సవ సందర్భంగా నిత్యం శ్రమించే పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి, వారి సేవలు మరువలేనివి అనీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగరపు బీచుపల్లి కొనియాడారు. కరోనా కాలం నుండి నేటి వరకు పారిశుద్ధ్య కార్మికులు సమాజంలో భాగమని, మేడే సందర్భంగా వారినీ గౌరవించుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ సన్మాన కార్యక్రమంలో చెయ్యడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొందల ప్రశాంత్ రానా, ఉప సర్పంచ్ ఎన్ రాజ్ కుమార్, వార్డ్ మెంబర్లు భాను ప్రకాష్, సతీష్ కుమార్, సుభద్రమ్మ, రేణుక, చాంద్ పాషా, గ్రామ అధ్యక్షుడు వేల్గొండ ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వాహిద్ద్, పాషా, డైరెక్టర్ ఈర్లదిన్నె విష్ణు, మాజీ వార్డ్ సభ్యులు బోయ రాములు, రమేష్ చారి, ఎన్, రవికుమార్, బీచుపల్లి గౌడ్, చెన్నయ్య, ఎల్లయ్య, సిద్ధయ్య, తదితరుల పాల్గొన్నారు.

## మార్క్సిజం ద్వారానే సమాజ మార్పు

సిపిఐ ఎం.రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

**ప్రజాపక్షం/అమరచింత :** మార్క్సిజం ద్వారానే సమ సమాజం వస్తుందని, అసమానతలు లేని సమాజం వస్తుందని సిపిఐ ఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తెలియజేశారు. అమరచింత మండల కేంద్రంలో సిపిఐ ఎమ్మెల్యే మాస్ లైన్ పార్టీ డివిజన్ నాయకులు, తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కామ్రేడ్ సామెల్ అనారోగ్యంతో ఈ నెల 30 న మృతి చెందారు. ఈ సందర్భంగా అమరచింత లో శుక్రవారం సామేలుకు సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేజీ రమచందర్ సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సిపిఎం రాష్ట్ర నాయకుల మహబూద్, టి యు సి ఐ రాష్ట్ర అధ్యక్షుడు కే సూర్యం హాజరై సామెల్ కు ఘనంగా నివాళుల అర్పించారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ కుల అసమానతలు, పేదరికం, దారిద్రం పోవాలని సమాజం మార్పు కోసం ఆకాంక్షలతో నిరంతరం కమ్యూనిస్టు పార్టీ వెంట ఉంటూ మార్క్సిజం ద్వారానే మార్పు వస్తుందని కమ్యూనిస్టు పార్టీ వెంట ఉంటూ ప్రజా సమస్యలపై బీడీ కార్మికుల సమస్యలపై నిరంతరం ఉద్యమాలు నడిపించిన కామ్రేడ్ సామెల్ గొప్ప వ్యక్తి అని కొనియాడారు. సామెల్ మన మధ్య లేకపోయిన ఆయన ఆశయాల సాధన కోసం అందరం కృషి చేద్దామని జాన్ వెస్లీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు లెమ్యుల్ రాజు, సత్యబాబు, కే .రాజన్న, జీఎస్ గోపి, ఆజయ్, రాజు, రవి, అరుణ్ కుమార్, హనుమంతు, ప్రేమరత్నం, శ్రీహరి శ్యాంసుందర్, మసలమని తదితరులు పాల్గొన్నారు.



## ఎల్‌నీనో విపత్తులో కార్మికులను ఆదుకోవాలి

మేడే సందర్భంగా కార్మిక సంఘాల నాయకుల డిమాండ్

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ :** తెలంగాణ కార్మిక సంఘాల సమాఖ్య టిపిఫ్‌టియు ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ కాలనీలో మేడే జెండాను ఆవిష్కరించి సభను నిర్వహించారు. టిపిఫ్‌టియు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పి. విజయ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో టిఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎం.ఖలీల్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1886 లో 8 గంటల పనిదినం కొరకు కార్మికులు విరోచితమైన పోరాటం చేశారు. వారి పోరాటాల త్యాగాల స్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం సంఘటితమైన హక్కుల్ని సాధించుకున్నారని తెలిపారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కుల్ని కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. 29 కేంద్ర కార్మిక చట్టాలను నాలుగు కోడ్లలో కుదించి కార్మికులకు విద్రోహం చేసిందని విమర్శించారు. రాజకీయంగా 1886 నాటి బానిస పరిస్థితి పునరావృత్తం అవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జి.గట్టన్న మాట్లాడుతూ మహబూబ్ నగర్ పట్టణంలో ఇళ్లల్లో పనిచేసే డొమెస్టిక్ వర్కర్స్, అసంఘటిత కార్మికులు పోరాడి సాధించుకున్న ఇంటి స్థలాలను, పట్టా సర్టిఫికెట్లను 2018లో రోనాల్డ్ రోస్ కలెక్టర్, అప్పటి శాసనసభ్యుడు శ్రీనివాస్ గౌడ్ తీసుకొని పేదలకు మోసం చేశారని విమర్శించారు. తక్షణం వానరికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. టిఎఫ్‌టియు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పి.విజయ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర కార్మిక మంత్రిత్వ శాఖలు కార్మిక ప్రయోజనాలు కాపాడడంలో విఫలమైనావని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌పి సంఘం నాయకులు విజయభాస్కర్, నర్సింలు, ఎండి బషీరుద్దీన్, మాధవి, దివ్య, నసిన్ ఖాతూన్ తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్లతో కార్మికులకు బానిస సంకెళ్లు

**ప్రజాపక్షం/మక్తల్ :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ తీసుకొచ్చిన కొత్త చట్టాల వలన కార్మిక హక్కులు కాలరాస్తుందని యజమానులకు కొమ్ముకాసే విధంగా ఉందని ఎఐటియుసి నారాయణపేట జిల్లా కన్వీనర్ టి.నర్సింలు అన్నారు. మక్తల్‌లో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి చౌరస్తాలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే ఎఐటియుసి జెండాను బాల్ రాజ్ అధ్యక్షతన ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా ఎఐటియుసి నారాయణపేట జిల్లా కన్వీనర్ టి.నర్సింహులు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన చట్టాల వలన కార్మికులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడే విధంగా ఉందని, కార్మికులను బానిసత్వంలోకి నెట్టేస్తూ నాలుగు కొత్త చట్టాలను తీసుకొని వచ్చి కార్మికుల పొట్టకొట్టే విధంగా బిజెపి నరేంద్ర మోదీ ప్రభుత్వం చేస్తుందని వారన్నారు. రాబోయే కాలంలో నరేంద్ర మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎఐటియుసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేయాల్సిన అవసరం వస్తుందని వారన్నారు., కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలను వెనక్కు తీసుకొని పక్షంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉంటుందని కార్మికులందరూ గ్రహించి మరో ఉద్యమానికి సిద్ధం కావాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణమ్మ , పవన్, భీమేష్, ఈసారి రమేష్, ఓబులమ్మ, నర్మదా, పద్మ, నర్సింగమ్మ, అంజి తదితరులు పాల్గొనడం జరిగింది.



## కార్మికులకు, మున్సిపల్ సిబ్బందికి ఘనంగా సన్మానం

మున్సిపల్ సిబ్బందిని అభినందించిన చైర్మన్, వైస్ చైర్మన్

**ప్రజాపక్షం/పెబ్బేరు :** అహోరాత్రులు శ్రమిస్తూ పట్టణ పరిశుభ్రతకు, ప్రజల సౌకర్యార్థం పాటుపడుతున్న మున్సిపల్ కార్మికుల సేవలు వెలకట్టలేనివని మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక మున్సిసల్ కార్యాలయ ఆవరణలో కార్మిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య విభాగాలకు చెందిన పలువురు సిబ్బందిని చైర్మన్, వైస్ చైర్మన్ కలిసి శాలువాలతో సత్కరించారు. వారి సంక్షేమానికి పాలకవర్గం ఎల్లప్పుడు కట్టుబడి ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖాజా అరిపుద్దీన్, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.సన్మానం పొందిన కార్మికులు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ, త సేవలను గుర్తించినందుకు ధన్యవాదాలు తెలిపారు.




## కల్వకుర్తిలో మేడే ఉత్సవాలు

**ప్రజాపక్షం/కల్వకుర్తి :** కల్వకుర్తి పట్టణం సిపిఎం కార్యాలయంలో శుక్రవారం కార్మిక దినోత్సవం మేడే ఉత్సవాలను సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదటగా సిపిఐ కల్వకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ పూలిజాల పరశురాములు సిపిఐ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక చట్టాలు సవరణ చేయాలని చూడడం సరైందని అన్నారు. కార్మికులకు పనికి తగ్గ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాలూకా సహాయ కార్యదర్శి దార దాసు, మండల నాయకులు నేరటి రాజు, పోలె పురుషోత్తం, గంజి శివుడు, బ్రహ్మం, వాడాల బాలస్వామి, ఓర్సు లక్ష్మణ్, అనిల్, నాగరాజు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకు ఉద్యమిద్దాం

**ప్రజాపక్షం/కృష్ణ :** కృష్ణ మండల కేంద్రంలో 141వ మేడే సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు భరత్ కుమార్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు భరత్ కుమార్, సిపిఎం పార్టీ మక్తల్ ఏరియా కార్యదర్శి పుంజనూర్ ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్రం నరేంద్ర మోదీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం అధికారానికి వచ్చిన గత 13 సంవత్సరాల నుండి కార్మిక వ్యతిరేక విధానాలను ని సిగ్గుగా అమలు చేస్తుంది. బడా కార్పొరేట్ల ప్రయోజనాల కోసం 100 సంవత్సరాల క్రితం నుండి బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్స్‌ను తీసుకొచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు అంజమ్మ, ఖజియా బేగం, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు పద్మ, శోభ , నందిని, ఆటో యూనియన్ నాయకులు నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షకు ఏర్పాట్లు

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



**ప్రజాపక్షం/రంగారెడ్డి:** ఆదివారం జరగనున్న నీట్ పరీక్ష నిర్వహణను జిల్లాలో పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 3న పరీక్ష మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమవుతుందని, అభ్యర్థులు ఉదయం 11 గంటల నుండి పరీక్ష కేంద్రాలకు అనుమతిస్తారని, మధ్యాహ్నం 1.30 గంటలకు కేంద్రాల గేట్లు మూయడం జరుగుతుందన్నారు. నీట్ పరీక్షకు అభ్యర్థుల హాజరును బయోమెట్రిక్ విధానం ద్వారా తీసుకోవడం జరుగుతుందని, బయోమెట్రిక్ సమయంలో ఏదైనా సమస్య తలెత్తి ధృవీకరణ పూర్తి కాకపోయినా, అభ్యర్థిని పరీక్షా గదిలోకి ప్రవేశించడానికి అనుమతిస్తారని, అయితే,అభ్యర్థులు లిఖితపూర్వక హామీ పత్రాన్ని సమర్పించాలని సూచించారు. ఈ హామీ పత్రం నమూనా పరీక్షా కేంద్రంలో అందించబడుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రంలోనికి ఎలాంటి డిజిటల్ పరికరాలు అనుమతించడం జరగదని, పరీక్ష రాసే అభ్యర్థుల తనిఖీ సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ప్రశ్న పత్రాల రవాణాపై పోలీస్, రెవెన్యూ, తపాలా శాఖల అధికారుల సమన్వయంతో రక్షణ చర్యలు చేపట్టాలని, పరీక్ష కేంద్రాల వద్ద నిబంధనల ప్రకారం బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కంట్రోల్ రూమ్, పరీక్ష కేంద్రాలలో సి.సి కెమెరాలు ఏర్పాటు చేయాలని, పరీక్ష ముగిసిన తరువాత ఓ.ఎం.ఆర్.పత్రాల తరలింపు నిబంధనల ప్రకారం పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. పరీక్షా సమయంలో ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందిని నియమించి, ఓఆర్ఎస్, అవసరమైన మందులు అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికులకు శానిటేషన్ కిట్లు



**ప్రజాపక్షం/కొందుర్గు:** మేడేను స్ఫూర్తిగా తీసుకొని గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు శానిటేషన్ కిట్లను పంపిణీ చేసినట్లు కొందుర్గు సర్పంచ్ ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం కొందుర్గు గ్రామ పంచాయతీ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు కిట్లను అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రభాకర్ మాట్లాడుతూ పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికులు ఎంతో కష్టపడి వార్డులను శుభ్రం చేస్తుంటారని, వారి ఆరోగ్యం కోసమే శానిటేషన్ కిట్లను అందించినట్లు వివరించారు. ప్రతి కార్మికుడు చేస్తున్న పని అయిపోయిన వెంటనే తప్పకుండా సబ్బుతో కడిగి భోజనాలు చేయాలని సూచించారు. విధులు నిర్వహించే సమయంలో సేఫ్టీని వినియోగించాలని, ప్రభుత్వం పంచాయతీ కార్మికులకు తగిన వేతనాలు ఇచ్చి ఆదుకునేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి సురేఖ, వార్డు సభ్యులు బుజ్జిగారి నర్సింహులు, సువర్ణ, నవీన్, శీలం లింగం, ప్రవీణ్, కటిక వెంకటేష్, పారిశుద్ధ్య కార్మికులు రవి, బాగ్యమ్మ, ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నివారణ, సైబర్ నేరాల అదుపునకు ప్రాధాన్యం

### ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్‌గా డాక్టర్ తరుణ్ జోషి బాధ్యతల స్వీకరణ

**ప్రజాపక్షం/రంగారెడ్డి:** ఫ్యూచర్ సిటీ నూతన పోలీసు కమిషనర్‌గా డాక్టర్ తరుణ్ జోషి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడలోని కమిషనరేట్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన తరుణ్ జోషికి తోటి పోలీస్ అధికారులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. 2004 ఐపిఎస్ బ్యాచ్‌కు చెందిన ఆయన, ఇంతకుముందు అవినీతి నిరోధక శాఖ (ఎసిబి)డైరెక్టర్‌గా పని చేశారు. ఫ్యూచర్ సిటీ కమిషనర్‌గా పని చేసిన జి.సుధీర్ బాబు పదవీ విరమణ చేయడంతో, ఆయన స్థానంలో తరుణ్ జోషిని నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. తరుణ్ జోషి పంజాబ్ రాష్ట్రంలో జన్మించారు. ఆయన పటియాలాలోని గవర్నమెంట్ డెంటల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ నుండి బిడిఎస్ పూర్తి చేసి దంతవైద్యుడిగా పనిచేశారు. అనంతరం 2004లో సివిల్ సర్వీసెస్‌లో ఉత్తీర్ణత సాధించి,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు చెందిన ఐపిఎస్ అధికారిగా నియమితులయ్యారు. తదుపరి 2014లో ఉస్మానియా యూనివర్సిటీ నుండి పోలీస్ మేనేజ్‌మెంట్ విభాగంలో మాస్టర్స్ పూర్తి చేసి, 2019లో ఎల్ఎల్‌బి పట్టా పొందారు.2014 నుంచి 2016 వరకు ఆదిలాబాద్ ఎస్ పి గా పని చేసిన డాక్టర్ తరుణ్ జోషి, అనంతరం హైదరాబాద్ సెంట్రల్ జోన్ డిసిపి గా, స్పెషల్ బ్రాంచ్ జాయింట్ సిపి గా సేవలందించారు.ఆ తరువాత రాచకొండ,వరంగల్ పోలీస్ కమిషనర్‌గా కూడా బాధ్యతలు నిర్వర్తించారు.అనంతరం ఎ సిబి డైరెక్టర్‌గా,విధులు నిర్వహిస్తూనే ఉన్నత విద్యను కొనసాగిస్తూ,ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పోలీసు మేనేజ్‌మెంట్‌లో మాస్టర్స్ పూర్తి చేశారు. అనంతరం ఎల్



ఎల్‌బి చదివి అదే విశ్వవిద్యాలయంలో టాప్ ర్యాంక్ సాధించారు. 2017లో హిమాలయన్ మౌంటెనీరింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ తీసుకుని,అదే ఏడాది అక్టోబర్‌లో మౌంట్ రీనాక్‌ను అధిరోహించారు. ఇప్పటి వరకు పలు ప్రముఖ పర్వతాలను అధిరోహించారు.

### మౌలిక సదుపాయాలకు కృషి

ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తరుణ్ జోషి మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో మౌలిక సదుపాయాలకు కృషి చేస్తానని తెలిపారు. అభివృద్ధి, సిబ్బంది నియామకంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ప్రాథమిక పోలీసింగ్, శాంతిభద్రతల పరిరక్షణ,డ్రగ్స్ నివారణ,సైబర్ నేరాల అదుపునకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు.నగరంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారంపై కూడా దృష్టి పెట్టుతామని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరాలను అరికడతామన్నారు. ప్రజలకు ఫ్రెండ్లీ పోలీసింగ్ సేవలు అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసాన్ని పొందేలా పారదర్శకంగా సేవలు అందిస్తామని తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన తరుణ్‌జోషికి పోలీస్ అధికారులు, సిబ్బంది స్వాగతం పలికారు.

## పేదోడి సొంతింటి కల నెరవేర్చాలన్నదే లక్ష్యం

### షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి



**ప్రజాపక్షం/ఫరూఖ్‌నగర్:** పేదోడి సొంతింటి కలను నెరవేర్చాలన్నదే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మొగిలిగిద్ద గ్రామంలో వెంకటేష్ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్లును మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశం చేయించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికే అనేక మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడంతో పాటు పెండింగ్‌లో బిల్లులు లేకుండా చెల్లించడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో షాద్‌నగర్ మున్సిపల్ మాజీ చైర్మెన్ విశ్వం, కౌన్సిలర్ మురళీమోహన్ (అప్పి), మాజీ ఎంపిటిసి శ్రీశైలం, వెంకటేష్ గుప్తా, రమేష్, వినోద్ పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రం

### సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు జగన్




**ప్రజాపక్షం/కొత్తూరు:** వేసవి కాలం.. ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ వివరించారు. శుక్రవారం కొత్తూరు మండల పరిధిలోని పెంజర్ల గ్రామంలోని బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ ఎర్రోళ్ల జగర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ మాట్లాడుతూ ఈ ఏడాది వేసవి కాలంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉందని, దాంతోనే ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. స్థానిక ప్రజలే కాకుండా రహదారి గుండా ప్రయాణించే ప్రయాణికులు సైతం చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని దాహార్తిని తీర్చుకోవాలన్నారు. సమాజ సేవ చేసేందుకు నేటి యువత ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గౌస్, వార్డు సభ్యులు ఆర్.రాములు, వేదంతాచారి, మంద మాధవి, కాటన్ రమాదేవి, ఆకనపల్లి మాధవి, దేశాల శారద, కటిక్కి మైబూజీ, కావలి శేఖర్, కారాబర్ బాలకృష్ణతో పాటు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమ కార్యక్రమాలతోనే చేరికలు



**ప్రజాపక్షం/షాబాద్:** షాబాద్ మండల పరిధిలోని కొమరబండ గ్రామ సర్పంచ్ కుక్కల పద్మాగోపాల్ శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్‌చైర్మన్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసుదన్‌రెడ్డి సమక్షంలో కొమరబండ సర్పంచ్ కుక్కల పద్మాగోపాల్‌ను కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ మధుసుదన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి పార్టీలో వివిధ పార్టీ నాయకులు, సర్పంచ్‌లు చేరుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు ధర్మభిక్షం, గంధం అంజయ్య, రాజు, నరేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాల నిర్మూలనకు టాస్క్‌ఫోర్స్

### రంగారెడ్డి జిల్లా వ్యవసాయాధికారి ఉష

**ప్రజాపక్షం/రంగారెడ్డి:** జిల్లాలో నకిలీ విత్తనాల విక్రయాలను పూర్తిగా అరికట్టడం కోసం జిల్లా స్థాయిలో టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించబడిందని రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి డి ఉష తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా "నకిలీ విత్తనాల రహిత రాష్ట్రం" సాధన దిశగా ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోబడ్డయన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ, పోలీసు శాఖ, సీడ్ కార్పొరేషన్లు(టిఎస్ఎస్‌డిసి/టిఎస్ఎస్‌ఒసిఎ), రవాణా శాఖల సమన్వయంతో టాస్క్‌ఫోర్స్ బృందాలు ఏర్పాటయ్యాయని తెలిపారు. జిల్లాలో 3జిల్లా స్థాయి బృందాలు, 6 డివిజనల్ స్థాయి బృందాలు, 26 మండల స్థాయి బృందాలు పనిచేస్తున్నట్లు ఉష తెలిపారు. రసాయనాల వినియోగం ఆరోగ్యానికి, పర్యావరణానికి హానికరమని హెచ్చరించారు. నకిలీ విత్తనాల నిర్మూలనకు కఠినచర్యలతో పాటు రైతుల సహకారం అసరమని పేర్కొన్నారు.

# వాడవాడనా మేడే వేడుకలు



**ప్రజాపక్షం/రంగారెడ్డి:** మేడే ఉత్సవాలు శుక్రవారం రంగారెడ్డి జిల్లావ్యాప్తంగా ఘనంగా జరిగాయి. సిపిఐ, అనుబంధ కార్మిక సంఘం ఎఐటియుసి ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో, ఆర్‌టిసి డిపోల వద్ద, కంపెనీలు, కార్యాలయాలు, కాలనీ లు, ప్రధాన కూడళ్లలో ఎర్రజెండాలన్న ఎగురవేసి మేడే ఉత్సవాలను పండుగ వాతావరణంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో ర్యాలీలు, సభలు నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో జరిగిన మే డే ఉత్సవాల్లో సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ముఖ్య అతిథిగా పాల్గొని కార్మికులతో కలిసి జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఐ సమితి సభ్యులు రామస్వామి, వడ్ల సత్యనారాయణ, షాబాద్ మండల కార్యదర్శి పాలమాకుల శ్రీశైలం, మాజీ కార్యదర్శి నక్కల జంగయ్య, తూర్పాటి రఘురాం, రుక్కయ్య, మధు, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

**అబ్దుల్లాపూర్ మెట్‌లో...** అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిధిలోని ఆర్కే నగర్ లో శాఖ కార్యదర్శి భైరగోని రాజు గౌడ్ అధ్యక్షతన మేడే ఉత్సవాల్లో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, పబ్బతి లక్ష్మణ్, మెట్టు మండల కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్, సహాయ కార్యదర్శి కేతారాజు నర్సింహా, బిఓసి జిల్లా కార్యదర్శి దాసరి ప్రసాద్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేణు, నాయకులు యేశాలి నర్సింహా, సైదులు ముదిరాజ్, మధు, దౌల రాములు, రమేష్ నాయక్, పేరాల గోపి, బిచ్చు నాయక్, సుధాకర్, గడ్డం రాములు, నారాయణ, విజయ్, నిరంజన్, ఉప్పలయ్య, యాదగిరి, నర్సింహా, కారంపొడి నర్సింహా, వినోద్ నాయక్, రాము, లింగయ్య పాల్గొన్నారు.

**తుర్కయంజాల్:** పోరాడి సాధించుకున్న హక్కులను రక్షించుకోవడానికి మేడే స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి యాదయ్య పిలుపునిచ్చారు. ఆదిభట్ల సర్కిల్ ఎఐటియుసి అధ్యక్షులు కాటంరాజు గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకలకు ఓరుగంటి యాదయ్య హాజరై సిపిఐ జిల్లా కార్యదర్శి శివకుమార్ గౌడ్‌తో కలిసి కార్మిక జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు శివప్రసాద్, ఆనంద్, యాదయ్య, మల్లేష్, రోజా, సైదమ్మ, దేవ నాయక్, భాస్కర్, కార్మికులు పాల్గొన్నారు.

**రైతు సంఘం ఆధ్వర్యంలో...** రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదిభట్ల సర్కిల్ బ్రాహ్మణపల్లి, కోహెడ గ్రామంలోని సురవరం సుధాకర్‌రెడ్డి కాలనీలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కొంత మాధవరెడ్డి ఎర్రజెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో రేఖ అండాలు, నరేందర్‌రెడ్డి, రామ్‌రెడ్డి, ముజీబ్, పద్మ, రాము, నిర్మల, రాణి, ముత్తయ్య పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నం:** మేడే దినోత్సవం సందర్భంగా , ఇబ్రహీంపట్నం మండలంలో దండుమైలారం, ముకునూర్, రాయపోల్ గ్రామంతో పాటు ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో చెర్వుకట్టపై, ఆర్‌టిసి బస్ స్టాండ్ సమీపంలో సిపిఐ రాష్ట్ర నాయకులు కావలి నర్సింహ్మా, మండల కార్యదర్శులు కావలి సురేష్, బాలయ్య కార్మిక జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పి.నీలమ్మ, ఎస్ యాదగిరి, ఎస్.లక్ష్మయ్య, బండి నర్సింహ్మా, సీతయ్య, బాలయ్య, వెంకటయ్య, యాదగిరి, గాలయ్య పాల్గొన్నారు.

**ఎల్‌బి నగర్ :** ఎఐటియుసి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు రమావత్ సక్రు నాయక్ అధ్యక్షతన మేడే ఉత్సవాలు ఎన్టీఆర్ నగర్ వెజిటేబుల్ మార్కెట్ దగ్గర ఘనంగా నిర్వహించారు. ఎఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మారగోని ప్రవీణ్ కుమార్‌గౌడ్, సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు బాతరాజు నరసింహ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు గ్యార క్రాంతి కుమార్, సరూర్‌నగర్ మండల కార్యవర్గ సభ్యులు మహమ్మద్ ఇస్మాయిల్, వర్రీ ఇస్తారి, శ్యామలమ్మ, రమణమ్మ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

**ఆర్టీసీ డిపో వద్ద :** హయత్ నగర్ డిపో వద్ద ఆర్టీసీ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో ఎఐటియుసి నాయకులు డిపో కన్వీనర్ అమనగంటి వెంకన్న కార్మిక జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్టీసి కార్మికులు మల్లేష్, కృష్ణయ్య, లక్ష్మీ కాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికుల ఆధ్వర్యంలో..** సరూర్ నగర్ మున్సిపల్ ఆఫీసు ముందు మోహన్ నగర్ చౌరస్తాలో, నాగోల్ యూనియన్ బ్యాంక్ దగ్గర కార్మికుల జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ రంగం జోన్ ప్రధాన కార్యదర్శి ఎం. మద్దిలేటి, మల్లేష్, లక్ష్మి, అండాలు, యాదయ్య, నరేందర్, ప్రమీల, కేశవ్, జయమ్మ, నరసింహ, అశోక్, శ్రీనివాస్, కృష్ణమూర్తి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**కొందుర్గు:** జిల్లేడు చౌదరిగూడ మండల కేంద్రంలో ఎఐటియుసి మండల గౌరవ అధ్యక్షుడు జిల్లెల్ల వెంకటేష్ ఆధ్యక్షతన మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. బికెఎంయు రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య, ఎఐటియుసి మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎండి షబ్బీర్, బాల్‌రాజ్, మధ్యాహ్న భోజన కార్మిక యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎండి చోటేమియా, శివకల, రాధాలక్ష్మి, రాములమ్మ, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు గోపాల్, వీరేశంతోపాటు రమేష్, పాపయ్య, బికెఎంయు మండల అధ్యక్షుడు లింగం, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

**కొత్తూరు:** కొత్తూరు మండల పరిధిలోని ఐఓసిఎల్ వద్ద మేడే సందర్భంగా ఎఐటియుసి జెండాను కార్మికులతో రాష్ట్ర నాయకుడు టంగుటూరి నర్సింహ్మారెడ్డి ఎగురవేశారు. కార్యక్రమంలో ఐఓసి కార్మిక సంఘం నాయకుడు రవిచంద్ర, ఎఐటియుసి మండల కార్యదర్శి మామిడి శేకేర్‌రెడ్డి, ఐఓసి కార్మికులు పాల్గొన్నారు.

**షాద్‌నగర్:** కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని సెంట్రీంగ్ అసోసియేషన్ అధ్యక్షుడు నడికుడ ఆంజనేయులు యాదవ్ ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. సెంట్రింగ్ అసోసియేషన్ కార్యాలయంలో జెండాను ఎగురవేశారు. కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ , సెంట్రింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు రంగంపల్లి ఆంజనేయులు, అధ్యక్షుడు నడికుడ ఆంజనేయులు యాదవ్, ఉపాధ్యక్షులు సభావత్ భాస్కర్, ప్రధాన కార్యదర్శి పాత్లావత్ రమేష్ నాయక్, కోశాధికారి టేశాధికారి నర్సింహులు, శ్రీనునాయక్‌లు పాల్గొన్నారు. మేడే దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫరూఖ్‌నగర్ ఎంపిడివో ఆఫీస్ ముందు కార్మిక సంక్షేమ సంఘం జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో నాయకులు రాఘవేందర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి,కుమార్, శ్రీనివాస్, రమేష్ నాయక్, ఆంజనేయులు, నరసింహులు, చంద్రాయుడు, లింగం, రవి, సత్యం పాల్గొన్నారు.





















# చేవేళ్ల- ప్రాణహిత వద్ద బ్యారేజ్ నిర్మిస్తాం

**అందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది**
**నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి**



**ప్రజాపక్షం/హైదరాబాద్:** చేవేళ్ల ప్రాణహిత వద్ద బ్యారేజ్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. తుమ్మిడిహట్టి వద్ద నిర్మించ తలబెట్టిన బ్యారేజ్ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపేందుకు పూర్తి స్థాయిలో సాంకేతిక ప్రతిపాదనలు సిద్ధం చేయాలని 'ఆర్‌వి అసోసియేట్స్, ఐఐటి హైదరాబాద్' ప్రతినిధులను ఆదేశించారు. 'తుమ్మిడిహట్టి వద్ద నిర్మించ తలపెట్టిన బ్యారేజ్ నిర్మాణం విషయంలో మహారాష్ట్రతో సంప్రదింపులు జరపనున్న నేపథ్యంలో ఉభయరాష్ట్రాలకు అనువైన పద్ధతిలో ఉండేందుకు తగిన ప్రతిపాదనల రూపకల్పన, అంతర్ రాష్ట్ర జల ఒప్పందాలు తదితర అంశం పైన' మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బేగంపేటలోని తన క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖా సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్, ఇ.ఎన్.సి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మహారాష్ట్రలోనీ భూభాగంతో పాటు చప్రాల వన్యప్రాణుల అభయారణ్యంలో ముంపు ప్రభావం తగ్గే విధంగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. ముంపు ప్రభావిత ప్రాంతాలకు అవసరమైతే నష్ట పరిహారాన్ని చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వం గతంలో 148 మీటర్ల ఎత్తులో బ్యారేజ్ నిర్మాణానికి అంగీకరించిన విషయాన్ని ఆయన ప్రస్తావిస్తూ, తక్కువ వ్యయంతో వరద నీటి ప్రవాహాన్ని వినియోగించే విధంగా నిర్మాణం చేపట్టేలా మార్గాలు చూడాలని ఆయన సూచించారు. సాంకేతిక నైపుణ్యం,ఆర్థిక ప్రయోజనాలతో పాటు సమగ్రంగా అధ్యయనం చేయాలన్నారు. బ్యారేజ్ నిర్మాణానికి గాను అంతర్ రాష్ట్ర చర్చలకు ముందే ప్రత్యామ్నాయ మార్గాలను, సాధ్యాసాధ్యాలను, ఖర్చు చేసే మొత్తంతో ఒనగురే ప్రయోజనాలతో పాటు భూగర్భానికి సంబంధించిన సాంకేతిక వివరాలతో పూర్తిస్థాయిలో నివేదిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. 2014లో అధికారంలోకి వచ్చిన బిఆర్‌ఎస్ ప్రభుత్వం రీ డిజైన్ల పేరుతో అకారణంగా కాళేశ్వరం పేరుతో మెడిగడ్డ, అన్నారం ,సుందిళ్ల బ్యారేజ్‌లను నిర్మించినప్పటికీ ఆశించిన ప్రయోజనం చేకూరలేదన్నారు. ప్రాజెక్టు పరిధిని విస్తరించినప్పటికీ విద్యుత్ చార్జీలు పెనుభారంగా మారాయని, ఈ ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు బయట పడడంతో వరద కాలువల ద్వారా లభించే ప్రయోజనాలు నెరవేరలేదని, పైగా రంగారెడ్డి జిల్లా చివరి ప్రాంతాలకు ఎంత మాత్రం ప్రయోజనం చేకూరలేదని వివరించారు. చేవేళ్లప్రాణహిత పూర్తి చేసి ఉంటే ఈ పరిస్థితి ఉత్పన్నమయ్యే పరిస్థితి వచ్చేది కాదన్నారు. తుమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లి, అక్కడి నుంచి సుందిళ్ల వరకు అనుసంధానానికి నాలుగు ప్రత్యామ్నాయ అలైన్‌మెంట్ ప్రతిపాదనలను ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నలజీ హైదరాబాద్ నిపుణులు ,ఆర్‌వి అసోసియేట్స్‌తో కలిసి సవివరంగా పరిశీలిస్తున్నారన్నారు. సమన్వయ కమిటీ వెంటనే ప్రాజెక్టు ప్రాంతాలను సందర్శించి, పనులకు స్పష్టమైన కాలపట్టిక రూపొందించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.



# తాగునీటి కొరత లేకుండా చర్యలు

**వడగాలులపై హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్-2026 విడుదల**
**రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలో పెరుగుతున్న ఎండలు, వడగాలుల ప్రభావం నుంచి ప్రజలను రక్షించడం ప్రభుత్వ బాధ్యత అని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత శాఖలు సమన్వయంతో పకడ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. సచివాలయంలో శుక్రవారం జరిగిన సమీక్షా సమావేశంలో 20 విభాగాలతో కలిసి హీట్ వేవ్ పరిస్థితులపై మంత్రి సమీక్ష నిర్వహించారు. భారత వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం ఈ ఏడాది జూన్ 15 వరకు అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో తెలంగాణ స్టేట్ హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్ (హెచ్‌ఎపి)2026ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎక్కడా తాగునీటి కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నీటి మోటార్లు కాలిపోతే 24 గంటల్లో మరమ్మతులు చేసి సరఫరా కొనసాగించాలన్నారు. హైదరాబాద్ నగరంలో రోజుకు సుమారు 15 వేల ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. పంచాయతీరాజ్, మున్సిపల్, ఫైర్, ఆరోగ్య శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. వడగాలుల ప్రభావం ఎక్కువగా ఉండే నల్లగొండ, మంచిర్యాల, సూర్యాపేట, పెద్దపల్లి, జగిత్యాల, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, మహబూబాబాద్ జిల్లాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు, కుంటల వద్ద ప్రమాదాలు నివారించేందుకు ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్, పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆసుపత్రుల్లో ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, కూల్ వార్డులు ఏర్పాటు చేయాలని, ఫైర్ సేఫ్టీ ఆడిట్లు నిర్వహించాలని ఆదేశించారు. అదనంగా, బస్టాండ్‌లు, మార్కెట్లు, పర్యాటక కేంద్రాలు, ప్రార్థనా స్థలాల్లో తాగునీరు, షెల్టర్లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించేందుకు పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, ఎల్‌ఈడి స్క్రీన్లను వినియోగించాలని మంత్రి తెలిపారు.

# 'మే'లో మూడున్నర కోట్ల పనిదినాలు పూర్తి చేయాలి

**మంత్రి సీతక్క**

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో ఉపాధి పనులకు డిమాండ్ అధికంగా ఉన్నందున, సాంకేతిక, ఇతర సమస్యలను అధిగమించి, ప్రతి కూలీకి పని అందేలా చూడాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు. మే మాసంలో కనీసం మూడున్నర కోట్ల పని దినాలను పూర్తి చేసే విధంగా లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. డిఆర్‌డిఒ, ఎంపిడిఒలు, సంబంధిత అధికారులతో ములుగు నుంచి మంత్రి సీతక్క శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్, కమిషనర్ దివ్యా దేవరాజన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రస్తుతం పంట కోతలు ముగియడంతో ఉపాధి కూలీ పనులకు డిమాండ్ మరింత పెరుగుతుందని, అర్హులైన అన్ని కుటుంబాలకు ఉపాధి కల్పించాలన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో పని ప్రాంతాల్లో కూలీలకు తాగునీరు, నీడ, ఫస్ట్ ఎయిడ్ వంటి మౌలిక సదుపాయాలను తప్పనిసరిగా కల్పించాలని ఆదేశించారు. ఎండలను దృష్టిలో ఉంచుకుని ఉదయం, సాయంత్రం వేళల్లో పనులు నిర్వహించేలా ప్లాన్ చేయాలని సూచించారు. ఏప్రిల్ మాసంలో అధికారులు యజ్ఞంలా పనిచేసి కోటిన్నర పనిదినాలను పూర్తి చేసినందుకు మంత్రి అభినందించారు.

# నేడు 'ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక ' 119 నియోజకవర్గాల్లో ప్రత్యేక సభలు

**పథకాల అమలుపై సమీక్ష**

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా శనివారం నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని మొత్తం 119 నియోజకవర్గాల్లో 'స్థానిక అవసరాలు అభివృద్ధి లక్ష్యం' గా ఈ సదస్సులను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమ నిర్వహణ కోసం జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో ప్రత్యేక అధికారులను నియమించారు. సభ అనంతరం నియోజకవర్గాల వారీగా స్థానిక సమస్యలు, ప్రజల నుంచి వచ్చిన ప్రతిపాదనలతో కూడిన సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, మహాలక్ష్మి వంటి పథకాల అమలు తీరును ఈ సందర్భంగా సమీక్షించనున్నారు. లబ్ధిదారుల సంఖ్యను బహిరంగంగా చదివి వినిపించడం ద్వారా పాలనలో పారదర్శకతకు పెద్దపీట వేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అలాగే రాబోయే రోజుల్లో ప్రవేశపెట్టనున్న 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా', అల్పాహార పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. గత నెల 27వ తేదీ నుంచి నిర్వహిస్తున్న 'పిల్లల భద్రత డ్రగ్స్‌కు నో చెప్పండి' అనే ప్రత్యేక థీమాటిక్ వారోత్సవాలు శనివారంతో ముగియనున్నాయి. మహిళలు, బాలల భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు, మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ఈ వేదికలను ఉపయోగించుకోనున్నారు.

# గాంధీ ఆస్పత్రి మరింత బలోపేతం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు గాంధీ ఆస్పత్రిని మరింత బలోపేతం చేస్తున్నామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. గాంధీ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన మదర్ మిల్క్ బ్యాంక్, ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్‌ను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి డాక్టర్ బల్మూర్ వెంకట్, హెల్త్ యూనివర్సిటీ విసి డాక్టర్ రమేశ్ రెడ్డి, డిఎంఇ నరేంద్ర కుమార్, గాంధీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరా, సూపరింటెండెంట్ డాక్టర్ వాణి తదితరులు పాల్గొన్నారు. ఉస్మానియాలో 18 నెలల బాలునికి కాలేయ మార్పిడి విజయవంతంగా పూర్తి చేసిన ఉస్మానియా గ్యాస్ట్రో ఎంట్రాలజీ హెచ్‌ఒడి డాక్టర్ మధుసూదన్‌ను మంత్రి దామోదర రాజనర్సింహ సన్మానించారు. అనంతరం గాంధీ మెడికల్ 68వ బ్యాచ్ ఎంబిబిఎస్ విద్యార్థుల స్నాతకోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొని, విద్యార్థులకు పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటం, వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చడమే వైద్య వృత్తి ప్రధాన లక్ష్యమన్నారు. అవయవమార్పిడి వైద్య సేవలను విస్తరించేందుకు గాంధీ హాస్పిటల్‌లో రూ.40 కోట్ల వ్యయంతో అత్యాధునిక స్టేట్ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్‌ను ఏర్పాటు చేశామన్నారు.





# కవితతో మాజీ మంత్రి బోడ జనార్దన్ భేటీ

**త్వరలోనే టిఆర్‌ఎస్‌లో చేరిక**

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** 'తెలంగాణ రక్షణ సేన'(టిఆర్‌ఎస్) అధ్యక్షులు కల్వకుంట్ల కవితతో మాజీ మంత్రి బోడ జనార్దన్ హైదరాబాద్‌లోని టిఆర్‌ఎస్ కార్యాలయంలో శుక్రవారం భేటీ అయ్యారు. త్వరలోనే తన అనుచరులతో కలిసి టిఆర్‌ఎస్‌లో చేరనున్నట్టు జనార్ధన్ ప్రకటించారు. సింగరేణి బొగ్గు గనుల ప్రాంతంలో టిఆర్‌ఎస్‌ను బలోపేతం చేసేందుకు తన వంతుగా కృషి చేస్తానన్నారు. కాగా ఆయన మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గం నుంచి టిడిపి తరపున వరుసగా నాలుగు సార్లు గెలిచారు.

# రైల్వే సిబ్బందికి సత్కారం




**ప్రజాపక్షం/హైదరాబాద్:** అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని సౌత్ సెంట్రల్ రైల్వే మహిళా సంక్షేమ సంస్థ శుక్రవారం రైల్వే ఉద్యోగులను ఘనంగా సత్కరించింది. రైల్ నిలయం ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జోన్‌కు చెందిన సుమారు 100 మంది ఉద్యోగులకు ప్రతిభా పురస్కారాలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షురాలు వందనా శ్రీవాస్తవ, ఉపాధ్యక్షురాలు అమితా ప్రకాశ్, కార్యదర్శి అపర్ణ మురళి, ఖజాంచి వైశాలి ఖడే, జాయింట్ సెక్రటరీ రియూ శర్మ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వందనా శ్రీవాస్తవ మాట్లాడుతూ భారత రైల్వే అభివృద్ధిలో ఉద్యోగుల కృషి కీలకమని పేర్కొన్నారు. కార్మిక దినోత్సవం కేవలం వేడుక మాత్రమే కాకుండా ఉద్యోగుల హక్కులు, గౌరవాన్ని గుర్తు చేసే రోజు అని తెలిపారు. రైల్వే వ్యవస్థకు ఉద్యోగులే బలమైన స్తంభాలని, వారి సేవలు సంస్థ పురోగతికి దోహదపడుతున్నాయని అన్నారు. ఉద్యోగుల నిబద్ధత, కృషి సమిష్టి అభివృద్ధికి దారి తీస్తుందని, ఐక్యత, బాధ్యత, ఉత్తమ విలువలను పెంపొందిస్తుందని ఆమె ఆకాంక్షించారు.

# టిజి20 లీగ్‌పై బిసిసిఐకి టిసిఎ నోటీసులు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ క్రికెట్‌లో వివాదాస్పదంగా మారిన టిజి20 లీగ్ అంశంపై తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టిసిఎ) అత్యవసరంగా బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బిసిసిఐ)కు నోటీసు పంపింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఎ) చేపట్టిన టిజి20 లీగ్‌ను తక్షణం నిలిపివేయాలని, ఈ విషయంలో బిసిసిఐ వెంటనే జోక్యం చేసుకోవాలని టిసిఎ ప్రధాన కార్యదర్శి ధారం గురువారెడ్డి కోరారు. టిసిఎ ఆరోపణల ప్రకారం బిసిసిఐ 11 జూలై 2021 ఉత్తర్వులను పక్కనపెట్టి, అలాగే బాంబే హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసు ఉన్నప్పటికీ హెచ్‌సిఎ ఏకపక్షంగా లోగో ఆవిష్కరణ, ఫ్రాంచైజ్ ఇఒఐ ప్రక్రియ, గవర్నింగ్ కౌన్సిల్ ప్రకటనలు చేయడం నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. అలాగే టిజి20 లీగ్ పేరుతో తెలంగాణ జిల్లా క్రికెట్ వ్యవస్థలోకి ప్రవేశించేందుకు హెచ్‌సిఎ ప్రయత్నిస్తున్నదని, ఇది గత 12 ఏళ్లుగా టిసిఎ అభివృద్ధి చేసిన జిల్లా క్రికెట్ నిర్మాణంపై అక్రమంగా ఆధిపత్యం సాధించే యత్నమని ఆరోపించారు. ఈ చర్యలు ప్రతిభను అణచివేసే ప్రమాదం కలిగిస్తాయని టిసిఎహెచ్చరించింది. బిసిసిఐ రాజ్యాంగంలోని నిబంధనలు 28, 30, 31 ప్రకారం అనుమతి లేకుండా టోర్నమెంట్లు నిర్వహించడం చట్టవిరుద్ధమని, ముఖ్యంగా ఐపిఎల్ సమయంలో, దానికి ముందుతర్వాత 15 రోజుల గ్యాప్‌లో ఇలాంటి లీగ్‌లకు అనుమతి లేదని టిసిఎ స్పష్టం చేసింది. అనుమతి లేకుండా జరిగే టోర్నమెంట్లలో పాల్గొనే ఆటగాళ్లు, కోచ్‌లు, అంపైర్లు కఠిన శిక్షలకు గురయ్యే ప్రమాదం ఉందని గురువారెడ్డి తెలిపారు.

# కార్మిక చట్టాలను కాలరాస్తున్న మోదీ సర్కార్

**సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి. నరసింహ**

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** దశాబ్దాల పోరాటాలు, అనేక త్యాగాలతో కార్మికులు సాధించుకున్న హక్కులకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి. నరసింహ విమర్శించారు. మేడే సందర్భంగా నాగోల్ డివిజన్‌లోని సాయి నగర్‌లో నిర్వహించిన మేడే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, అరుణపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు తొత్తుగా మారిందని మండిపడ్డారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని రద్దు చేసి, 12 గంటల పని విధానాన్ని తీసుకురావాలని చూడటం దుర్మార్గమన్నారు. యజమానులకు కార్మికుల శ్రమను దోపిడి చేసేందుకు వీలుగా కొత్త లేబర్ కోడ్‌లను కేంద్రం ప్రవేశపెడుతోందన్నారు. కార్మిక సంఘాల ఏర్పాటుపై అనేక షరతులు విధిస్తూ, శ్రామిక శక్తిని నిర్వీర్యం చేసేందుకు మోదీ సర్కార్ ప్రయత్నిస్తోందని విమర్శించారు. కార్మికులు తమ హక్కుల పరిరక్షణ కోసం మరోసారి ఐక్యంగా ఉండి, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.



సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు కాంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ సాయి నగర్ బస్తీలో మౌలిక సదుపాయాల లేమిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బస్తీలో డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, తాగునీరు, సరైన రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగం తక్షణమే స్పందించి, బస్తీ సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేడే ఉత్సవాల్లో సిపిఐ నాయకులు సహిదా బేగం, మహమ్మద్ పాషా, యాదగిరి, మహేందర్, లక్ష్మి, మున్నా, అంజమ్మ తదితరులు పాల్గొని కార్మిక ఐక్యత వర్ధిల్లాలని నినదించారు.

# కార్మికులకు మేడే నిజమైన పండగ



**ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి బి.వెంకటేశం**

**ప్రజాపక్షం/హైదరాబాద్:** కార్మికులకు మే డే నిజమైన పండగ అని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి, సిపిఐ అంబర్‌పేట్ నియోజకవర్గ నాయకులు బి.వెంకటేశం అన్నారు. అంతర్జాతీయ 141 మే డే వేడుకలు పురస్కరించుకొని అంబర్‌పేట్ నియోజకవర్గంలో ఎఐటియుసి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కార్మికులు జెండా ఎగురవేశారు. బతుకమ్మకుంట, డి మార్ట్, గోల్నాక, కాచిగూడ ఆర్‌టిసి డిపో వద్ద, అంబర్‌పేట్ విశాల్ వద్ద, నల్లకుంట తదితర ఏరియాలలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి.వెంకటేశం పాల్గొని జెండాలు ఆవిష్కరించి, మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మేడే వేడుకలు ఘనంగా జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు తిరుమలేశుగౌడ్, ఎం. నర్సింహ, మున్నూరు కృష్ణ, ఎం.శ్రీనివాస్, ఆటో యూనియన్ నాయకులు సిహెచ్.జంగయ్య, రవి, సిహెచ్. బూపాల్, ఎల్లేష్, ప్రభు, రాజయ్య పాల్గొన్నారు.




ఒడిషాలోని జురుడిలో కియోంజార్ మైన్స్, ఫారెస్ట్ వర్కర్స్ నిర్వహించిన మేడే ర్యాలీలో సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ పాండ

# 'కుక్కల రక్తంతో వ్యాపారం' వార్తలు పూర్తిగా అవాస్తవం

**పెట్స్ కేర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఫౌండర్ డాక్టర్ కె.వెంకట్ యాదవ్**



**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఇటీవల 'శునకాల రక్తంతో వ్యాపారం' అని మీడియాలో వస్తున్న వార్తలు పూర్తిగా నిరాధారోపణమైనవని పెట్స్ కేర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఫౌండర్ డాక్టర్ కె.వెంకట్ యాదవ్ స్పష్టం చేశారు. తమ హాస్పిటల్ అభివృద్ధి ఓర్వలేకనే కొందరు కావాలనే కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్, బషీర్‌బాగ్ ప్రెస్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను మధ్యతరగతి బిసి యాదవ కుటుంబంలో జన్మించి, చాలా కష్టపడి చదువుకొని ఈ స్థాయికి వచ్చానని అన్నారు. హాస్పిటల్ స్థాపించి సుమారు 15 సంవత్సరాలు కావస్తుందని, ఇప్పటివరకు లక్షల కుక్కలకు ట్రీట్‌మెంట్, సర్జరీలు చేశానని చెప్పారు. తమ వద్ద గతంలో పనిచేసిన కొందరు వ్యక్తులు పక్కా పథకం ప్రకారం తమ హాస్పిటల్ అప్రతిష్టపాలు చేయాలనే లక్ష్యంతో తాము వీధి కుక్కల నుండి రక్తం సేకరించి విక్రయిస్తున్నామని జంతు హక్కుల ఉద్యమకర్త మేనకా గాంధీకి ఫిర్యాదు చేశారని తెలిపారు. దీంతో ఆమె రాష్ట్ర ప్రభుత్వానికి విచారణ జరపాలంటూ లేఖ రాయడంతో ఇక్కడి పోలీసులు, జిహెచ్‌ఎంసి యానిమల్ హస్బెండరీ డిపార్ట్‌మెంట్, పలు ఎన్‌జిఒ సంస్థలు తమ హాస్పిటల్ తనిఖీ చేసి, రక్తం విక్రయిస్తున్నట్లు ఎలాంటి ఆధారాలు లభ్యం కాలేదని స్పష్టం చేశారన్నారు. హాస్పిటల్‌పై తప్పుడు ప్రచారం చేస్తున వారిపై ఇప్పటికే పోలీసులకు కూడా ఫిర్యాదు చేశామని, డిఫమేషన్ సూట్ కూడా ఫైల్ చేస్తున్నామని తెలిపారు. తనపై వస్తున్న ఆరోపణలను కోర్టు ద్వారా పరిష్కరించుకొని, క్లీన్ చీట్ పొందిన తర్వాత మళ్లీ మీడియా ముందుకు వచ్చి, తనపై తప్పుడు ప్రచారం చేసిన వాళ్ల పేర్లు బయట పెడుతానని వెంకట్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. డాక్టర్ వెంకట్ యాదవ్ అలాంటి వ్యక్తి కాదని, కుక్కలకు చాలా తక్కువ ఖర్చుతో అత్యాధునిక వైద్యసదుపాయాలు అందిస్తున్నారని పలువురు కుక్కల యజమానులు మీడియా ముందు స్పష్టం చేశారు.







రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) డైరెక్టర్ సీనియర్ ఐపిఎస్ అధికారి అవినాష్ మహంతి, తెలంగాణ హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా శిఖా గోయల్, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖకు కొత్త అధిపతిగా సీనియర్ ఐపిఎస్ అధికారి డిఎస్ చౌహాన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.

# రైల్వే ప్రయాణికులకు ఎఐ సేవలు

**'భోలు మినీ', 'భోలు మ్యాక్స్' ప్రారంభం**

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ప్రయాణికులకు మరింత స్మార్ట్, వేగవంతమైన సేవలు అందించేందుకు దక్షిణ మధ్య రైల్వే (ఎస్‌సిఆర్) ఆధునిక కృత్రిమ మేధస్సు (ఎఐ) ఆధారిత ప్యాసింజర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌లను ప్రవేశపెట్టింది. భోలు మినీ, భోలు మ్యాక్స్ పేరుతో రూపొందించిన ఈ ఇంటరాక్టివ్ సహాయక వ్యవస్థలను శుక్రవారం సికింద్రాబాద్ రైల్ నిలయంలో జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సమక్షంలో ప్రత్యక్షంగా ప్రదర్శించారు. ప్రస్తుతం ప్రయోగాత్మకంగా మల్కాజిగిరి రైల్వే స్టేషన్‌లో భోలు మినీ, కాచిగూడ రైల్వే స్టేషన్‌లో భోలు మ్యాక్స్ వ్యవస్థలను ఏర్పాటు చేశారు. ఈ రెండు ఎఐ కియోస్క్‌లు ప్రయాణికులకు రియల్‌టైమ్ రైలు సమాచారం, ప్లాట్‌ఫామ్ వివరాలు, స్టేషన్ సౌకర్యాలు వంటి సేవలను సులభంగా అందించనున్నాయి. మల్కాజిగిరిలో ఏర్పాటు చేసిన భోలు మినీ ప్రత్యేకంగా తెలుగు వాయిస్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ 24 గంటలూ అందుబాటులో ఉంటుంది. హాలో అనే వాయిస్ కమాండ్‌తోనే యాక్టివేట్ అయ్యే ఈ వ్యవస్థ రైల్వే డేటాబేస్‌తో అనుసంధానమై ఖచ్చితమైన సమాచారాన్ని అందిస్తుంది. తక్కువ ఖర్చుతో సులభంగా ఇతర స్టేషన్లకు విస్తరించేలా రూపొందించడం దీని ప్రత్యేకత.కాచిగూడలో ఏర్పాటు చేసిన భోలు మ్యాక్స్ మరింత ఆధునిక రూపంలో 12 భారతీయ భాషలను సపోర్ట్ చేస్తుంది. టచ్ స్క్రీన్, వాయిస్ కమాండ రెండింటి ద్వారా పనిచేసే ఈ కియోస్క్‌లో లైవ్ ట్రైన్ ట్రాకింగ్, రూట్ గైడెన్స్, స్టేషన్ సదుపాయాల వివరాలు అందుబాటులో ఉంటాయి. ఇంటర్నెట్ లేకున్నా పని చేసే ఆఫ్‌లైన్ డేటాబేస్ సపోర్ట్ కూడా ఇందులో ఉంది. ఈ వ్యవస్థలను హైదరాబాద్ డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ డాక్టర్ అనిరుద్ పామర్ స్వయంగా రూపకల్పన చేసి అభివృద్ధి చేశారు. ఈ సందర్భంగా జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ మాట్లాడుతూ, ఏఐ ఆధారిత సేవలతో ప్రయాణికుల అనుభవాన్ని మెరుగుపరచడంలో ఇది కీలక ముందడుగని పేర్కొన్నారు. ప్రస్తుతం ట్రయల్ ప్రాతిపదికన అమలు చేస్తున్న ఈ సిస్టమ్‌లపై ప్రయాణికుల అభిప్రాయాలను పరిశీలించి, అవసరమైన మార్పులు చేసి భవిష్యత్తులో దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని ప్రధాన స్టేషన్లన్నింటికీ విస్తరించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఏఐ కియోస్క్‌లతో మాన్యువల్ ఇన్‌క్వైరీ కౌంటర్ల వద్ద రద్దీ తగ్గడమే కాకుండా, ప్రయాణికులకు వేగవంతమైన సమాచారం అందుబాటులోకి రానుంది.

# నాలుగు కోడ్‌లు అమలు చేయవద్దు :రాజిరెడ్డి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** దేశంలో 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో కొత్తగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నిరంకుశ నాలుగు కార్మిక కోడ్‌లను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయవద్దని ఐఎన్‌టియుసి రాష్ట్ర ముఖ్య ఉపాధ్యక్షులు మొగుళ్ళ రాజిరెడ్డి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని కోరారు. ఈ మేరకు మొగుళ్ల రాజిరెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం హైదరాబాద్, రవీంద్ర భారతిలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మంత్రిని సత్కరించారు. అనంతరం రాజిరెడ్డి మాట్లాడుతూ అసంఘటిత కార్మికులైన భవన నిర్మాణ, రవాణ, గిగ్ కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. వీలైనంత త్వరలో జలమండలి గుర్తింపు ఉద్యోగ సంఘాల ఎన్నికలను నిర్వహించేలా కార్మిక శాఖకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.డి.చంద్రశేఖర్, జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర రాజ్, జలమండలి ఎస్‌సి, ఎస్‌టి ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.నరసింగరావు నాయకులు శ్రీనివాస్ యాదవ్, గౌస్ పాషా, సైద్ రిజవాన్, బి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల పరిరక్షణకు ఐక్యత అవసరం

### ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్

**ప్రజపక్షం/బోడుప్పల్ :** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ఉప్పల్ డిపో వద్ద ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ, కార్మికుల హక్కుల సాధనలో ఐక్యతే ప్రధాన బలం అని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కార్మికులు సంఘటితంగా పోరాడితేనే తమ హక్కులను కాపాడుకోగ





లరని పేర్కొన్నారు. ఆర్‌టిసి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, వేతనాలు, ఉద్యోగ భద్రత, పని పరిస్థితుల మెరుగుదల వంటి అంశాలను ప్రస్తావించారు. ప్రభుత్వం కార్మికులకు అనుకూలంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కార్మికులు, యూనియన్ సభ్యులు పాల్గొని కార్మిక ఐక్యతను చాటి చెప్పారు. కార్యక్రమంలో ఎఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి అన్వర్, ఉపాధ్యక్షులు హరీష్, రాష్ట్ర నాయకులు శాంతి కుమార్, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ధనంజయ్, పరమేష్, కృష్ణ, ఎంఎస్ నారాయణ, కాంత రావు, ఎం శ్రీనివాస్, ఎఐటియుసి నాయకులు రమేష్, సిపిఐ మండల కార్యదర్శి రచ్చ కిషన్, ప్రమీల, మాధవి, మహాలక్ష్మి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ భద్రతా వారోత్సవాలు

**ప్రజాపక్షం/చర్లపల్లి:** వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని సైనిక్‌పురి డివిజన్ డిఇ అన్వర్ పాషా అన్నారు. టిజిఎస్‌పిడిసిఎల్ సిఎండి ఆదేశాల మేరకు సిబ్బంది భద్రత కోసం విద్యుత్ భద్రతా వారోత్సవాలు శుక్రవారం చర్లపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో నిర్వహించారు. భద్రత పరికరాలు ఉపయోగించి ప్రమాదాలను నివారించి పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్థానికంగా నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వారంలో మూడు రోజుల పాటు బస్తీ బాట, విద్యుత్ వినియోగదారుల శిబిరం,విద్యుత్ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు 24 గంటల పాటు తమ సిబ్బంది పనిచేస్తూ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడిఇ రాందాస్, ఎఇలు బాబురావు,బాలరాజ్,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## యాంటీ డ్రగ్స్ అవేర్‌నెస్ కార్యక్రమం

**ప్రజాపక్షం/చర్లపల్లి:** కుషాయిగూడ జిజి కన్వేన్షన్‌లో యాంటీ డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కాప్రా ప్రెస్ క్లబ్ మదర్ కమిటీ అధ్యక్షులు జ్యోతిర్మయచారి జన్మదినం పురస్కరించుకుని మారకద్రవ్యాల వినియోగంపై అవగాహన కల్పించిన ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, అడిషనల్ డిసిపి వెంకటరమణలు ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వ్యసనం నుండి దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అనుసారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బొంతు శ్రీదేవి, నాయకులు మహేష్‌గౌడ్, ఎస్‌ఐ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం

**ప్రజాపక్షం/నవాబుపేట్:** గ్రామంలోని పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను కుమ్మరిగూడ గ్రామ సర్పంచ్ ఎక్ మామిడి శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ గురజాడ గోపాల కృష్ణ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం శుక్రవారం కుమ్మరిగూడ గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించగా, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉపసర్పంచ్ మాట్లాడుతూ, కుమ్మరిగూడ గ్రామంలో పదవ తరగతిలో 11 మంది విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం గ్రామానికి గర్వకారణమని పేర్కొన్నారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులను కూడా అభినందిస్తూ, వారి సహకారం వల్లే పిల్లలు మంచి ఫలితాలు సాధించగలిగారని తెలిపారు. సన్మాన కార్యక్రమంలో భాగంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శాలువాలు కప్పి, స్వీట్లు తినిపించారు. ఇంటర్మీడియట్, ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో ప్రతిభ కనబరిచిన వారికి బాలికలకు 2500, బాలురకు 1500, నగదు పురస్కారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పల్లె లక్ష్మి అంజయ్య, డెక్క అనిత యాదయ్య, మల్లమ్మ మానెయ్య, రాములు, నాగరుజు, క్యాసారం రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల కృషితోనే దేశాభివృద్ధి



**ప్రజాపక్షం/వికారాబాద్:** సమాజ నిర్మాణంలో కార్మికుల పాత్ర అపారమని, వారి కృషి వల్లనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ దీపకతివారి అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మేడే వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై కార్మికులు పరిశ్రమ చేస్తేనే సమాజం , దేశ అభివృద్ధి జరుగుతుందన్నారు. చట్ట ప్రకారం పారిశ్రామిక యజమానులు తప్పనిసరిగా కనీస వేతనాలను చెల్లించి వారి జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు కృషి చేయాలన్నారు. 14 సంవత్సరాల లోపు బాల బాలికలు ప్రమాదకరమైన పరిశ్రమలలో పని చేయడం చట్ట రీత్యానేరమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటచారి, జెడ్పిసిఇఒ సుధీర్, కార్మిక కమిషనర్ వాల్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లు

# రద్దు చేసే వరకు పోరాడాలి



### సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వి.ఎస్. బోస్

**ప్రజాపక్షం/జవహర్ నగర్ :** కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసే వరకు కార్మిక లోకం ఐక్యంగా పోరాడాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు విఎస్‌బోస్ పిలుపునిచ్చారు. బుధవారం మేడే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సిపిఐ ఆధ్వర్యంలో ఎర్రజెండా ఆవిష్కరణలు, బహిరంగ సభలు ఘనంగా నిర్వహించారు. వాడవాడలా ఎగిరిన ఎర్రజెండా సిపిఐ కాప్రా మండల కార్యదర్శి దర్శనం యాదగిరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రావి నారాయణరెడ్డి నగర్, కోళ్ల ఫారం బస్ స్టాప్, ఫైరింగ్ కట్ట, శాంతినగర్, సాయి బాబా కమాన్ ఆటో స్టాండ్, శివాజీ నగర్ సిపిఐ కార్యాలయం వద్ద మేడే జెండాలను ఆవిష్కరించారు. అనంతరం డెంటల్ కాలేజీ ముందున్న గిరిప్రసాద్ నగర్‌లో జరిగిన బహిరంగ సభలో వి.ఎస్. బోస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1886లో అమెరికాలోని చికాగో నగరంలో 8 గంటల పని దినం కోసం కార్మికులు చేసిన ప్రాణత్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న హక్కులని గుర్తుచేశారు.

**బి.జె.ఆర్ నగర్‌లో నూతన ఆటో స్టాండ్ ప్రారంభం**
మేడే సందర్భంగా బి.జె.ఆర్ నగర్‌లో నూతన ఆటో స్టాండ్‌ను వి.ఎస్.బోస్ జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి శంకర్ ప్రారంభించి, జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆటో యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. గౌరవ అధ్యక్షులు ఇల్లందుల ప్రభాకర్, అధ్యక్షులు గొల్లూరి ఎల్లయ్య, ఉపాధ్యక్షులు వి. రామాచారి, ప్రధాన కార్యదర్శులు కె. బాబు, ఏ. శ్రీను, కార్యదర్శి డి.యాదయ్య, కోశాధికారి టేశాధికారి ప్రశాంత్, ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి శంకర్, నిమ్మల నరసింహ, మండల సహాయ కార్యదర్శి రాజేశ్వరి, గిరిజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి వి.స్వరూప నాయక్, ఎఐటియుసి మండల అధ్యక్షులు అంబాల ఎల్లయ్య, కీసర మండల సహాయ కార్యదర్శి వి.రవి నాయక్, కొండా సత్యం, సాగర్, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

**చర్లపల్లిలో:** చర్లపల్లి పారిశ్రామిక వాడలో 140వ మేడే వేడుకలు ఎఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పోరాట ఫలితంగా సాధించుకున్న హక్కులు చట్టాలను కాలరాస్తూ పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తూ కార్మిక వ్యతిరేక చర్యలకు ప్రభుత్వాలు పాల్పడుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భానుకుమార్, ఎల్ నవీన్, పోచయ్యగౌడ్, టి రమేష్, విఠల్, రవి, తదితరులు పాల్గొన్నారు.









### లేబర్ కోడ్‌లు ఎత్తివేసే వరకు పోరాటానికి పిలుపిచ్చిన ఎఐటియుసి

**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి :** 140వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం...మేడేను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో శుక్రవారం ఘనంగా జరుపుకొన్నారు. పలు ప్రధాన కూడళ్లు, రాజకీయ పార్టీ కార్యాలయాలు, ప్రయివేట్ సంస్థల వద్ద కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎర్ర జెండాలను ఎగురవేసారు. పలు చోట్ల కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు పోరాటాల ద్వారా సాధించుకొన్న కార్మిక హక్కులను పాలక వర్గాలు కాలరాస్తూ పెట్టుబడుదారుల ఆర్థిక ఎదుగలకు తోడ్పడుతున్నారంటూ ప్రసంగాల్లో దుయ్యబట్టారు. కార్మికులకు నష్టాలను కలిగించే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిన 4 లేబర్ కోడ్‌లు ఎత్తి వేసే వరకు పోరాటం చేయాలని పిలుపిచ్చారు. ప్రభుత్వ సంస్థలైన రైల్వే, విమానయానం,పోర్టు, ఎల్‌ఐసి, బిఎస్‌ఎన్‌ఎల్‌లాంటి పలు సంస్థలను ప్రయివేటుపరం చేస్తూ కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారంటూ పాలకులను ఆక్షేపించారు. **కలెక్టరేట్‌లో...** జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన మేడే ఉత్సవాల్లో జిల్లా కలెక్టర్ మనుచౌదరి, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌లు సమాజ నిర్మాణంలో కార్మికుల అపార సేవలను స్మరించుకొంటూ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని వేళలా సహకరించేందుకు సిద్దంగా ఉందని, కార్మికుల హక్కుల పరిరక్షణ, న్యాయపరమైన వేతనాలు, సురక్షితమైన పని వాతావరణం కల్పించటం లాంటివి వీటిలో భాగమన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ ఉద్యోగులకు ప్రశంసిస్తూ సత్కరించారు. **ఇసిఐఎల్‌లో...**ఇసిఐఎల్ అంబేద్కర్ కూడలి వద్ద ఎఐటియుసి ఉప్పల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో సీనియర్ నేత నారా నర్సింహ, సిపిఐ కార్యాలయం నీలం రాజశేఖరరెడ్డి భవన్ వద్ద లక్ష్మినారాయణలు ఎర్ర జండాలను ఎగురవేసారు. ఈ కార్యక్రమాల్లో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె.ధర్మేంద్ర, ఎఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్యప్రసాద్, ఎఐటియుసికి చెందిన రాఘవేంద్రరావు, జోషి కుమార్, తదితరులు పాల్గొన్నా రు. **మల్లాపూర్‌లో...** మల్లాపూర్ చౌరాస్తాలో జరిగిన మేడే వేడుకల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ ప్రభుదాస్‌తో కల్సి కార్మిక జెండా ఎగురవేయగా కార్మిక ప్రతినిథులు పాల్గొన్నారు. మల్లాపూర్ జనప్రియ రహదారిపై ఉన్న ఏఐటియుసి అనుబంధ భాగ్యనగర్ గూడ్స్ అసోసియేషన్ పక్షాన కార్మిక జెండాను ఎఐటియుసి ఉప్పల్ మండల కార్యదర్శి టి.సత్యప్రసాద్ ఎగురవేయగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె. ధర్మేంద్ర, విజయకుమార్, భాగ్యనగర్ గూడ్స్ అసోసియేషన్ ప్రతినిధులు మొయిన్, డేవిడ్, శ్రీశైలం, రాంచందర్, దయానంద్, తదితరులు పాల్గొన్నారు.
**చర్లపల్లిలో...**చర్లపల్లి ఎఫ్‌సిఐ డిపో వద్ద మేడే వేడుకల్లో ఎఫ్‌సిఐ హమాలీ యూనియన్ తెలంగాణా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ కార్మిక దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ కార్మిక హక్కులను కాపాడుకొనేందుకు మరో సారి ఐక్య పోరాటాలకు సిద్దం కావాలని పిలపిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు పొన్నకంటి దస్తగిరి, ఫిరోజ్, సీతారాం యాదవ్, దిలీప్ కుమార్, సోను కుమార్,తదితరులు పాల్గొన్నారు. **పెద్ద చర్లపల్లి చౌరాస్తాలో..**మున్సిపల్ కార్మికులు, హెచ్‌పి గ్యాస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్, ఐఓసి కార్మికుల ఆధ్వర్యంలో జరిగిన మేడే ఉత్సవాల్లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విఎస్ బోస్ జెండా ఎగురవేయగా పార్టీకి చెందిన ఎల్ నవీన్, పోచయ్య గౌడ్, టి. యాదగిరిరాజు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు. **మౌలాలిలో...** కోకాకోలా కంపనీ కార్మికులు బిఆర్‌ఎస్ కార్మిక విభాగం ఆధ్వర్వ్యంలో జరిగిన మేడే వేడుకల్లో మల్కాజిగిరి ఎమ్మెల్యే కార్మిక జెండా ఎగురవేయగా రాంబాబు యాదవ్, మాజీ కార్పొరేటర్ ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు. ఇక్కడే జరిగిన మరో కార్యక్రమంలో ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకల్లో వెంకన్న, వినోదయాదవ్, హమీద్, గ్రేటర్ హైదరాబాద్ కోకాకోలా మార్కెటింగ్ గ్రోత్ రిప్రజెంటేటివ్స్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిథులు సంజీవరెడ్డి, చంద్రశేఖర్, వసంత్, తదితరులులు పాల్గొన్నారు.
**కూకట్‌పల్లిలో..** మండలం శ్రీశ్రీ నగర్ ఎఐటియుసి కార్యాలయం వద్ద కూకట్‌పల్లి సిపిఐ మండల కార్యదర్శి జి.కృష్ణ, మనోచారి, కె. కృష్ణచారి, ఎం.దావీద్ రాజు గౌడ్, తదితరులు వేడుకలు నిర్వహించారు.
**కుత్బుల్లాపూర్‌లో...**కుత్బుల్లాపూర్ మండలంలోని పలు ప్రాంతాల్లో సిపిఐ, ఎఐటియుసి మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలోని లెనిన్‌నగర్, శ్రీనివాసనగర్, మక్దుమ్‌నగర్, బీరప్పనగర్, అంజయ్య నగర్, జగద్గిరి గుట్ట లాస్ట్ బస్‌స్టాప్, రాంకీ, గుబురు గుట్ట, రాజీవ్ గృహకల్ప, గిరినగర్, గాంధీనగర్, రంగారెడ్డినగర్, హమాలీ అడ్డా, పొట్లూరి నాగేశ్వరరావు భవన్, ప్రీమియర్ కంపనీ, కేకులే, సత్య ఫ్యాబ్రికేషన్ తదితర ప్రాంతాల్లో జరిగిన మేడే వేడుకల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు స్వామి, అధ్యక్షుడు హరినాథ్‌రావు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఏసురత్నం, మహిళా సమైక్య అధ్యక్షురాలు హైమవతి, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, మండల అధ్యక్ష కార్యదర్శులు బాబు, భాస్కర్, కృష్ణ, యవజన సమైక్య అధ్యక్షులు సంతోష్‌రెడ్డి, సదానంద్, తదితరులు పాల్గొన్నారు.
**మల్కాజిగిరిలో...**
మల్కాజిగిరి చౌరాస్తాలో సిపిఐ మల్కాజిగిరి మండల కార్యదర్శి కాసర్ల నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకల్లో సిపిఐ సీనియర్ నేత సిహెచ్ దశరథ్ అంతర్జాతీయ కార్మిక దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ కార్మిక హక్కుల కోసం తిరిగి సంఘటితమై పోరాటం చేయాల్సిన పరిస్థితులు వచ్చాయని, దీని కోసం సన్నద్ధం కావాలని పిలుపిచ్చారు. ఈ కార్యక్రమం లో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కె.అశోక్, బి.యాదగిరి, కిరణ్, ఎస్‌కె అజీజ్, సయ్యద్ యూసూఫ్, పవన్, తదితరులు పాల్గొన్నారు. వినాయక్‌నగర్ సిపిఐ పార్టీ కార్యాలయం, కాకతీయ నగర్ లేబర్ అడ్డాల వద్ద సైతం మేడే వేడుకలకు ఘనంగా నిర్వహించారు.

# ఘనంగా మేడే వేడుకలు

























## ఎఐటియుసి ఆధ్వర్యంలో కూకట్‌పల్లిలో మే డే వేడుకలు

**ప్రజాపక్షం/కూకట్‌పల్లి :** మేడే సందర్భంగా శుక్రవారం కూకట్‌పల్లి మండలం శ్రీశ్రీ నగర్ ఎఐటియుసి కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్‌పల్లి సిపిఐ మండల కార్యదర్శి జి.కృష్ణ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు కె. మనోచారి, కె.కృష్ణచారి, ఎం. దావీద్, రాజుగౌడ్, గంగన్న, రాము లు, ఉమాదేవి, తదితరులు పాల్గొన్నారు.
**ఘట్‌కేసర్‌లో:** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద కల్లూరి జయచంద్ర, లొట్టి ఈశ్వర్‌లు కార్మిక జెండాను ఆవిష్కరించారు. జిహెచ్‌ఎంసి కార్మికులు, ఆటోడ్రైవర్స్,భవన నిర్మాణ కార్మికులు, ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులు ఎర్రజెండాలు పట్టుకొని అంబేద్కర్ చౌరస్తా నుండి జిహెచ్‌ఎంసి ఆఫీస్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.





**ప్రజాపక్షం/దుండిగల్ :** మే డే సందర్భంగా కుత్బుల్లాపూర్ మండలంలోని అన్ని ప్రాంతాలలో సిపిఐ, ఏఐటియుసి ఆధ్వర్యంలో మే డే ని ఘనంగా నిర్వహించారు. లెనిన్ నగర్, శ్రీనివాస్ నగర్, మక్దుమ్నగర్, బీరప్ప నగర్, అంజయ్య నగర్, జగద్గిరిగుట్ట చివరి బస్ స్టాప్, రాజీవ్ గృహకల్ప, రాంకీ, గుబురు గుట్ట, గిరీనగర్,గాంధీ నగర్,రంగారెడ్డి నగర్, ఐడిపిఎల్ ఆటో స్టాండ్,ఈఎస్‌ఐ హాస్పిటల్, షాపూర్ నగర్ హమాలీ అడ్డ, షాపూర్ నగర్ పొట్లూరి నాగేశ్వరరావు భవన్, ప్రీమియర్ కంపెనీ, కేకులే,సత్య ఫ్యాబ్రికేషన్, తదితర ప్రాంతాలలో మేడే సందర్భంగా ఎర్రజెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ పాల్గొన్నారు. ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసురత్నం, మహిళా సమైక్య అధ్యక్షురాలు హైమావతి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, మండల అధ్యక్ష కార్యదర్శులు యువజన సమైక్య అధ్యక్షులు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

### వాడవాడలా ఎగిరిన ఎర్రజెండాలు



## శామీర్‌పేట మండలంలో...



**ప్రజాపక్షం/శామీర్‌పేట :** శామీర్‌పేట మండలంలో మే డే దినోత్సవ ఉత్సవాలను ప్రజలు, కమ్యూనిస్టు లు ఘనంగా జరుపుకున్నారు. శాంతినగర్ కాలనీలో కమిషన్ కంట్రోల్ మెంబర్ డిజి సాయిలుగౌడ్ జెండాను ఆవిష్కరించారు. శామీర్‌పేట ప్రధానరోడ్డులోని బిఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయంలో, మండల కేంద్రంలో, నల్సార్ యూనివర్శిటి పెద్దమ్మ కాలనీలో, అంతాయిపల్లి గ్రామంలో శామీర్‌పేట మండల సిపిఐ కార్యదర్శి డిజి నరేంద్రప్రసాద్ ఎర్ర జెండాలను ఎగురవేశారు. బొమ్మరాశిపేటలో పంబల వెంకటేష్ ఎర్ర జెండా ఎగురవేసి కార్మికులకు, కర్షకులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. అలియాబాద్ మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్ పర్సన్ కమతం శిరీషా కృష్ణారెడ్డి ఎర్ర జెండా ఎగురవేసి అన్నదానం ఏర్పాటు చేశారు.



**మూడుచింతలపల్లిలో..** మూడుచింతలపల్లి మున్సిపాలిటి కేశవరం లో సిపిఐ మండ ల కార్యదర్శి తప్పెట్ల రాములుగౌడ్ ఆధ్వర్యంలో ఎర్ర జెండాను ఎగురవేశారు. మూడుచింతలపల్లి మున్సిపల్ కార్యాలయంలో, కాశవాడలోని లేబర్ యూనియన్ వద్ద మున్సిపల్ చైర్మన్ జాం రవి ఎర్ర జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పవన్‌కుమార్, కౌన్సిలర్‌లు ర్యాకల నీరజ్‌గౌడ్, బొమ్మలపల్లి మల్లేష్‌యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జెర్రిపోతుల నర్సింలు, వెంకటేష్, యాదగిరిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.





